

అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ని ఆదివారం మంచిర్యాలలో ఎన్నుకు న్నారు. గౌరవాధ్యక్షులుగా కలీందర్‌ఆలీ ఖాన్, అధ్యక్షులుగా భూపతిరావుర మాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సురేఖ, ఉపాధ్యక్షులుగా ఇందిర, అపర్ణ, శంకరమ్మ, పద్మావతి, సంధ్య, ప్రధాన కార్యదర్శిగా సరస్వతి, సహాయ కార్యదర్శు లుగా రాజమణి, శారద, అరుణ, శైలజ, అరుణ, కోశాదికారిగా కుసుమ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఇద్దరు అటవీ అధికారుల సస్పెన్షన్

జన్నారం, అక్టోబరు12 (ఆంధ్రజ్యోతి): కవ్వాల్ టైగర్‌జోన్‌లోని జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని ఇందన్‌పల్లి రేంజ్ అధికారి శ్రీధరాచారి, రాయికుంట బీట్ అధికారి ప్రణయ్‌లను సస్పెండ్ చేస్తున్నట్లు ఆదివారం కవ్వాల్‌టైగర్‌జోన్ ఎఫ్‌టీబీటీ శాంతరాం తెలిపారు. జన్నారం అటవీ డివిజన్ పరిధిలో గల రాయికుంట, బంగారు తండ అటవిలో అక్రమంగా టేకుచెట్లను నరకడంతో అధికారులు నిర్లక్ష్యం వహించారని అందుకే సస్పెండ్ చేసినట్లు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌కు మహర్దశ 6
- అమృత్ భారత్ కింద ఎంపిక
- రూ.20 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- త్వరలోనే అందుబాటులోకి రానున్న లిఫ్ట్ సౌకర్యం

అంగన్‌వాడీ కేంద్రాల్లో కానరాని ఎగ్ బిర్యానీ

- నిధుల లేమితో చేతులెత్తేసిన టీచర్లు
- కొన్ని కేంద్రాల్లో కొరవడిన సౌకర్యాలు


ముత్యంపల్లి 1 అంగన్‌వాడీ కేంద్రంలో ఎగ్ బిర్యాని తింటున్న చిన్నారులు (ఫైల్)

కాసిపేట, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో హాజరు శాతం పెంచి చిన్నారులకు పౌష్టికా హారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ఏడాది జూన్‌లో ఎగ్ బిర్యాని పథకాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో అట్టహాసంగా ప్రారంభించింది. కానీ కొన్ని కేంద్రాల్లో కొరవడిన సౌకర్యాలు, నిధుల లేమితో ఎగ్ బిర్యాని సొంత ఖర్చులతో భరించలేమని టీచర్లు చేతులెత్తేయడంతో ఎగ్‌బిర్యాని పథకం ఒక్కరోజుతోనే ముగిసిపోయాయి.

అంగన్‌వా డీల పాత్ర క్రీయాశీలకం

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్‌వాడీ టీచర్లపాత్ర క్రీయాశీలకంగా మారింది. కేంద్రాల బలో పేతానికి ప్రభుత్వం సంస్కరణలు చేపట్టింది. ఇందులో భాగంగానే చిన్నారులకు ఏకరూప దుస్తులు, పక్కా భవనాలకు నిధులు మంజూరు చేస్తూ పూర్వ ప్రాథమిక విద్యను పటిష్టంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. పౌష్టికాహార లోపంతో చిన్నారులు బాధపడకుండా ఉండేందుకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్లు, పాలు, బాలమృతం పిల్లలకు మధ్యాహ్న భోజనంతో పాటు చిరుతిళ్లను అందిస్తున్నారు. పోషకాహారాన్ని మరింత బలోపేతం చేస్తూ ఆరోగ్య లక్ష్మీ పథకంలో భాగంగా ఈ ఏడాది జూన్ 11న ఎగ్‌బిర్యాని పథకాన్ని అమలులోకి తెచ్చారు. పథకం అమలులో ఆరంభ శూరత్వం ప్రదర్శించిన అధికారులు అనంతరం పథకాన్ని అమలు చేయడంలో అధికారులు ఆసక్తి చూపడం లేదు.

ఒక్కరోజుతోనే నిలిచిపోయింది

జిల్లాలో మంచిర్యాల, లక్షెట్టిపేట, చెన్నూరు, బెల్లంపల్లి నాలుగు ఐసీడీఎస్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. వీటి పరిధిలో 974 అంగన్‌వాడీ కేంద్రాలుండగా 3,613మంది గర్భిణులు, 2,760 మంది బాలింతలు, 7నెలల నుంచి 3ఏళ్లలోపు పిల్లలు 20,335 మంది ఉండగా 3ఏళ్ల నుంచి 6ఏళ్లలోపు చిన్నారులు 8,989 మంది ఉన్నారు. వీరికి అంగన్‌వాడీ కేంద్రంలో రోజు ఒక పూట గుడ్డుతో కూడిన భోజనం అందిస్తున్నారు. అమ్మమాట అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమంలో పిల్లలను తల్లిదండ్రులను ఆకర్షించి కేంద్రాల్లోకి పిల్లల ప్రవేశాలను పెంచేందుకు ప్రభుత్వం ఈ ఏడాది ఎగ్ బిర్యాని పథకానికి శ్రీకారం చుట్టింది. జూన్ 11న జిల్లా వ్యాప్తం గా అంగన్‌వాడీ..

(తరువాయి 7లో)

ఒక్కరోజే అందర్ని పిలిచిండ్రు



ఒక్కరోజు మా గూడెంలోని పిల్లల తల్లులు, బాలిం తలు, చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రానికి పిలిచింద్రు. కానీ ఇప్పటి వరకు ఎవరు రాలేదు. మళ్లీ పిలవలేదు. మాగూడానికి అంగన్‌వాడీ కేంద్రం లేక చిన్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లాలంటే పది కిలోమీటర్లదూరం వెళ్లాలి. దీంతో ఎవరు వెళ్లడం లేదు. మా గూడెంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా అధికారులు చొరవ చూపాలి.

- అడె పత్తుబాయి, సొముగూడ, కాసిపేట మండలం

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

- పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి



మాట్లాడుతున్న పీఆర్‌టీయు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి

నస్పూర్, అక్టోంబరు 12 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల హక్కుల సాధనకు కృషి చేస్తున్నామని, పీజీ హెచ్‌ఎంల, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు ఇప్పించిన ఘనత తమకే దక్కిందని పీఆర్టీయూ (టిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి అన్నారు. నస్పూర్ పట్టణం సీసీసీలో ఆదివారం పీఆర్‌టీయు టీఎస్ జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు కొట్టి శంకర్, ప్రధాన కార్యదర్శి మోహన్ రావుల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైనా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ 2004 డీఎస్సీ అభ్యర్థులకు అన్ని రోజుల జీతాలు చెల్లించామన్నారు. గురుకుల టైం టేబుల్ త్వరలో మార్పులు చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను కూడా త్వరగా వచ్చే విధంగా చూస్తామన్నారు. జేఏసీ ద్వారా ఎంప్లాయిమెంట్ హెల్త్ స్కీం తొందరగానే ఉపాధ్యాయులందరికీ అమలు అయ్యే విధంగా చూస్తామన్నారు. అనంతరం జిల్లాలో ఇటీవల పదోన్నతి పొందిన 77 మంది పీజీ హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్, రాష్ట్ర అసోసియేట్ సభ్యులు ప్రసాద్, కుమార స్వామి, నాయ కులు మంగ మహేందర్‌రెడ్డి, సాంబమూర్తి, సత్యనారాయణ, రమణారెడ్డి, లతో వివిధ మండలాలకు చెందిన అధ్యక్షకార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల వేతనాలు పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న కరుణకుమారి

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీ టీచర్లకు వేతనాలు పెంచాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కరుణకుమారి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీలకు రూ. 18 వేల వేతనం పెంచుతామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం సమ్మె చేసినా తమను పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అంగన్‌వాడీ టీచర్లను పట్టించుకోవడం లేదన్నారు. నెలకు రూ. 18 వేల వేతనం చెల్లించాలని, పనిభారం తగ్గించాలని, ఖాళీగా ఉన్న సూపర్ వైజర్ పోస్టులను భర్తీ చేయాలని, కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని, జీవో నెంబరు 10ని రద్దు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 10 లక్షలు, హెల్పర్లకు రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, రామడుగు లక్ష్మణ్, దాసు, కలీందర్‌ఆలీఖాన్, రమాదేవి, సురేఖ, కుసుమ, అరుణ, శారద, శంకరమ్మ, శైలజ, పద్మ, అపర్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

- మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య


బాకీ కార్డులను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంచిర్యాల క్రైం, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి) : ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మంచిర్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లో ఎత్తి చూపేందుకు బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతీ మహిళకు నెలకు 2500 హామీ, వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు 2 వేల పెన్షన్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆడ బిడ్డలకు తులం బంగారం, రైతు రుణ మాఫీ వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం తిరుపతి, పల్ల రాజన్న, ఒడ్నాలరవిందర్, పెంటతిరుపతి, పెంటప్రదీప్, రమేష్‌యాదవ్ పాల్గొన్నారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య


గడల మొండి(ఫైల్)

చెన్నూరు, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : చేసిన అప్పులు తీర్చలేననే మనస్తాపంతో మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలోని మహంకాళి వాడకు చెందిన కౌలు రైతు గడల మొండి (65) పురుగుల మందు తాగి ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మొండి తనకున్న ఎకరన్నర భూమితో పాటు మరో 7 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని పత్తి పంట సాగు చేస్తున్నాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల సాగు చేసిన పత్తి పంట నీట మునగడంతో తీవ్రంగా నష్టపోయాడు. పంట కోసం చేసిన సుమారు రూ. 10 లక్షల అప్పులు ఎలా తీర్చాలని తరచూ మదనపడేవాడు. ఆదివారం వ్యవసాయ పనులు ముగించుకున్న మొండి సాయంత్రం ఇంటికి వచ్చాడు. పశువులను మే పేందుకు బతుకమ్మ వాగు శివారులో ఉన్న తన పొలం వద్దకు వెళ్లాడు. అక్కడే ఉన్న గడ్డి మందు తాగాడు. ఆ ప్రాంతంలో ఉన్న రైతులు గమనించి విషయాన్ని కుటుంబీకులకు సమాచారాన్ని అందించారు. వెంటనే వారు 108 వాహనం ద్వారా మొండిని చెన్నూరు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మొండి భార్య సమ్మక్క ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గ్రీన్‌మ్యాట్ అందజేత



గ్రీన్‌మ్యాట్‌ను అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

చెన్నూరు, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లోని ఆరోగ్యస్వస్థత కేంద్రానికి చెన్నూరు లయన్స్‌క్లబ్ సభ్యులు రూ. 5200 విలుగ గ్రీన్ మ్యాట్‌ను ఆదివారం అందజేశారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జాడి తిరుపతి మాట్లాడుతూ పట్టణంలో హెల్త్‌వెల్‌నెస్ సెంటర్, ఆయుష్ కేంద్రం ఉండడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో శిక్షకులు మోర్ల మధుకర్, లయన్స్‌క్లబ్‌సభ్యులు శ్రీనివాస్, సాగర్, నాగరాజు గౌడ్, ప్రకాష్‌బాబు, మల్లికార్జున్‌రెడ్డి, పోచన్న, ప్రతాప్‌సింగ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : కస్తూర్బా, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలల పెండింగ్ బిల్లులను విడుదల చేసి హాస్టల్‌లకు నిత్యవసర సరుకులను వెంటనే పంపించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మార్క్స్‌భవన్‌లో విలేకరు లసమా వేశంలో ఆయన మాట్లాడుతూ హాస్టళ్ల బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో కాంట్రాక్టర్లు సరుకులు పంపించడం లేదని దీంతో విద్యార్థులకు భోజనాలు పెట్టలేక ఎస్‌వోలు, ప్రిన్సిపాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులను ఇళ్లకు పంపిస్తున్నారని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి హాస్టల్లలో ఉంటున్న విద్యార్థులకు సరైన భోజనం అందక అవస్థలు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. వెంటనే హాస్టళ్లకు సరుకులు పంపించి న్యాయం చేయాలన్నారు. లేకుంటే ఆందోళనలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కార్తీక్, వంశీ, అంజి పాల్గొన్నారు.

ఏఐసీసీ అబ్జర్వర్‌ను కలిసి సన్మానించి..


ఏఐసీసీ అబ్జర్వ్ జ్యోతికి సన్మానం చేస్తున్న రవికుమార్

మంచిర్యాల క్రైం, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి) : మంచిర్యాలపట్టణంలో ఏఐసీసీ అబ్జర్వర్ నరేష్ కుమార్, జ్యోతిలను ఆదివారం రాష్ట్ర టీపీసీసీ కోఆర్డినేటర్ ముత్తినేని రవికుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమురంభీం, మంచిర్యాల జిల్లాల డీసీసీ ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న సందర్భంగా డీసీసీ నియామకం గురించి కార్యకర్తల అభిప్రాయ సేకరణ విషయంపై చర్చించారు.

హిందువులు సంఘటితంగా ఉండాలి

- ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ ప్రచార ప్రముఖ్ తడికొప్పుల శంకరయ్య



ఆర్‌ఎస్ఎస్ విజయ దశమి ఉత్సవ్‌లో భాగంగా మాట్లాడుతున్న శంకరయ్య

మంచిర్యాల క్రైం, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి) : హిందువులందరు సంఘటితంగా ఉండాలని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ ప్రచార ప్రముఖ్ తడికొప్పు ల శంకరయ్య అన్నారు. మంచిర్యాల పట్టణంహైటెక్ సిటీలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్ఎస్) కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ఆర్‌ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. దేశానికి, ప్రజలకు సేవ చేసే దిశగా ప్రతిఒక్కరు అంకితభావంతో ముందుకు సాగాలన్నారు. దేశాన్ని, పర్యావరణాన్ని కాపాడుకున్నపుడే దేశం అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ్ నాయకులు తోట తిరుపతి పాల్గొన్నారు.

మధుకర్ ఆత్మహత్యకు కారణమైన వారిని అరెస్టు చేయాలి

వేమనపల్లి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్యకు కారణమైన కాంగ్రెస్ నాయకులను తక్షణమే అరెస్టు చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పురాణం లక్ష్మీకాంత్ డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం నీల్వాయి గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సద్దుల బతుకమ్మ రోజు డీజే సౌండ్ బాక్సుల సౌండ్‌ను తగ్గించాలని డయల్ 100కు మధుకర్ ఫోన్ చేయడంతో ఆయన ఇంటికి కాంగ్రెస్ నాయకులు వెళ్లి గొడవకు దిగడం హేయమైన చర్య అ న్నారు. అన్యాయంగా ఒక మంచి వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు బనా యించడంతో మనస్థాపం చెంది మధుకర్ ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఏ ఒక్క వ్యక్తిపై అన్యాయంగా కేసులు కాలేదని తెలిపారు. రెండు, మూడు నెలల వ్యవధిలోనే నీల్వాయి పోలీస్‌స్టేషన్‌కు వ చ్చిన ఎస్‌ఐలు ఒకరు సస్పెండ్ కావడం, మరొకరు బదిలీ కావడం కాం గ్రెస్ నాయకుల తప్పుడు మాటడం వినడం వల్లనేనని తెలిపారు. ఆత్మహ త్యకు కారణమైన కాంగ్రెస్ నాయకులను, విచారణ పేరుతో వేధించిన ఎస్ ఐని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ స మావేశంలో నాయకులు కుబిడె వెంక టేశం, దుర్గం సక్కుబాయి, కుబిడె మధుకర్, బాపు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

దసలి పట్టు..రగడ
- ఆదివాసీలు వర్సెస్ అటవీ శాఖ
- కొనసాగుతున్న పట్టు సాగు వివాదం
7

ముంపు బాధితులకు పరిహారం అందిస్తాం

రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి

చెన్నూరు అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన అర్హత కలిగిన ముంపు బాధితులందరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. ఆదివారం చెన్నూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోటపల్లి మండలం బబ్బెరచెలక, దేవులవాడ గ్రామాల రైతులతో కలెక్టర్‌కుమార్ దీపక్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చట్ట ప్రకారం అర్హులైన బాధితులకు పరిహారం అందిస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కంటే ముందు 36 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని వేల కోట్ల రూపాయల వరకు పూర్తి చేశామని, మిగిలిన 25 వేల కోట్ల రూపాయల పనులు పూర్తి చేసినట్లయితే ఈ ప్రాంతంలో 55 వేల ఎకరాల ఆయకట్టు భూమిలో రైతులు అధిక దిగుబడితో పంట సాగు చేసేవారని, భూములు కోల్పోయేపరిస్థితి ఉండేది కాదన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా బ్యాక్ వాటర్‌తో పంట పొలాలు, కొన్ని నివాస ప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు ఎంతో నష్టపోయారని తెలిపారు. ముంపు బాదితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించలేదని, ఈ చర్యతోపాటు గత ప్రభుత్వ లోటు పాట్లను సరి చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ముంపు బాధితుల సంక్షేమంలో భాగంగా ఇప్పటి వరకు రూ. 10 కోట్లు కేటాయించి అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. భూసేకరణ ప్రక్రియ నిర్వహించి ప్రభుత్వం కేటాయించిన ప్రకారం లబ్ధిదారులకు పరిహారం అందిస్తామన్నారు. ముందుగా అసలైన పట్టాదారు రైతులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అర్హులైన మిగితా వారికి పరిహారం అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రైతు భరోసారైతు బీమా వంటి అనేక ప్రయోజనకర పథకాలను అమలు చేయడంతోపాటు మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూతనిస్తూ స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించి వ్యాపారాలు చేసుకునే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ అర్హులైన ముంపు బాధితులందరికి పరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎలాంటి వివాదాలు లేని భూములకు అవార్డు జారీ చేశామని, డిసెంబరు 18,19 తేదీల్లో అర్హులైన వారికి నిబంధనల ప్రకారం చెల్లింపులు జరుగుతాయన్నారు. భూ సంబంధిత వివాదాల్లో రాజీ అయిన వారికి నిబంధనల ప్రకారం చెల్లింపులు జరుగుతాయని, లేని పక్షంలో సంబంధించిన అవార్డు మొత్తాన్ని సంబంధిత కోర్టులో జమ చేస్తామన్నారు. అర్హత కలిగిన ముంపు బాధితులందరికీ పరిహారం అందిస్తామని, బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు, కోటపల్లి తహసీల్దార్ రాఘవేంద్ర పాల్గొన్నారు.


రైతులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి వివేక్


సమీక్షలో పాల్గొన్న ముంపు రైతులు

నేడు భూముల పట్టాల పరిశీలన

కోటపల్లి : మంత్రి వివేక్‌వెంకటస్వామి ఆదేశాలతో సోమవారం ముంపు రైతుల పట్టా పాసుపుస్తకాల పరిశీలన జరుపనున్నారు. రావులపల్లిలో రైతులతో మరోమారు సమావేశం నిర్వహించడంతో పాటు ముంపు రైతుల భూములకు సంబంధించిన పట్టా పాసు పుస్తకాలను పరిశీలిస్తారు. దీని తర్వాత ఈ నెల 18న నోటిఫి కేషన్ జారీ చేసి అవార్డు ప్రక్రియ పూర్తి చేసి బాధిత రైతులకు పరిహారం చెక్కులు అందించాలని నిర్ణయించారు. నిధుల లేమితో 3 ఏళ్లుగా నిలిచిపోయిన ఈ ప్రక్రియ తాజాగా మంత్రి సమీక్ష ఆదేశాలతో ముంపు బాధితుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇదిలా ఉంటే బ్యాక్ వాటర్‌తో నాలుగు రెవెన్యూ గ్రామల పరిధిలోని భూ ములే కాకుండా తమ భూములు సైతం ముంపునకు గురవుతున్నాయని, తమ కు న్యాయం చేయాలని అన్నారం, సిర్సా, పుల్లగామ, ఆల్గామ, జనగామ గ్రామాలకు చెందిన రైతులు కోరుతున్నారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

తల్లి కోసం పిల్లల అమాయక చూపులు

కంటతడి పెట్టించిన ఘటన


వాణి(ఫైల్)

హాజీపూర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గాదర్ల వాణి(30)అనే వివాహిత శనివారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. ఆమె ఆత్మహత్యకు కారణాలు తెలియరావడం లేదు. రాత్రి వరకు తమతో ఉన్న అమ్మ పక్కన లేకపోవడంతో ఆ ఇద్దరు చిన్నారుల బిత్తర చూపులు..అమ్మ ఎటు పోయింది అంటూ కనిపించిన అందరినీ అడగడం అక్కడున్న వారిని కంటతడిపెట్టించింది. హాజీపూర్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గాదర్ల వాణి - వెంకటేష్ దంపతులకు ఇద్దరు కుమారులు హర్షిత్ (7)ఆదిత్య (5) ఉన్నారు. వెంకటేష్ మంచిర్యాలలో మెకానిక్ షెడ్‌లో పనిచేస్తున్నాడు. వాణి స్థానికంగా కూలి పనులకు వెళ్తోంది. వీరి సంసార జీవితం అన్యోన్యంగా సాగుతోంది. ఏమైందో ఏమో తెలియదు కానీ శనివారం రాత్రి వాణి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భర్త వెంకటేష్ రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వచ్చి తలుపులు కొట్టగా తన ఇద్దరు కుమారులు తలుపులు తీశారు. ఇంట్లోకి వెళ్లిన వెంకటేష్ వాణి ఉరి వేసుకొని ఉండడం గమనించి కుటుంబ సభ్యులకు తెలిపారు. అయితే వాణి సెల్‌ఫోన్ కనపడక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కుటుంబ సభ్యులు కూడా వాణి ఫోన్ కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కలచివేసిన చిన్నారుల చూపులు


మృతురాలి కుమారులు హర్షిత్, ఆదిత్య

తమ తల్లి ఎటు పోయింది అంటూ వాణి కుమారు లు బంధువులను అడిగిన సంఘటన పలువురిని కలచివే సింది. అభం శుభం తెలియని పిల్లలు తల్లి ప్రేమకు దూరం అయ్యారని మృతురాలు భర్త, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు దుఃఖసంద్రంలో మునిగారు. చిన్న కుమారుడు ఆదిత్యతో వాణి అంత్యక్రియలు జరిపించారు. వాణి తల్లి తుమ్మ కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్వరూప్ రాజ్ తెలిపారు. దంపతులకు ఎలాంటి గొడవలు లేవు, ఎలాంటి ఆర్థిక సమస్యలు కూడా లేకుండా సాగుతున్న సంసారంలో ఎవరో చిచ్చు పెట్టారని, మృతురాలు ఫోన్ లభ్యం కాకపోవడంపై గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పోలీసులు తగు విచారణ చేసి వాణి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్ర గాయాలు

కాసిపేట, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ఆదివారం సాయంత్రం జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. పెద్దనపల్లి నాయకపుగూడకు చెందిన లౌడం సతీష్ కొండాపూర్ యాప నుంచి పెద్దనపల్లినాయకపుగూడలోన తన ఇంటికి బైక్‌పై వెళ్తుండగా కోమటిచేను మూల మలుపు వద్ద బైక్ అదుపు తప్పి కింద పడడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. అలాగే వెంకటాపూర్‌కు చెందిన సారంపల్లి వెంకటేష్ బైక్‌పై దేవాపూర్ నుంచి వెంకటాపూర్‌లోని తన ఇంటికి వెళ్తుండగా సల్పలవాగు సమీపంలోని మూల మలుపు వద్ద బైక్ అదుపు తప్పి కింద పడిన ఘటనలో తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరు కూడా మద్యం మత్తులో బైక్‌లను అతి వేగంగా నడిపి ప్రమాదానికి గురయ్యారు. ఇద్దరిని సమీప ఆసుపత్రుల్లో చేర్పించగా వైద్యులు పరీక్షించి ప్రాణాపాయం లేదని తెలిపారు.

గంజాయి సాగు చేస్తున్న ఒకరిపై కేసు

లింగాపూర్ అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుమ్నూర్(కె) గ్రామ పరిసర పత్తి చేనులో గంజాయి సాగు చేస్తున్న ఒకరిపై ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు. లింగాపూర్ ఎస్సై చుంచు ఊషన్న తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్నూర్(కె) గ్రామానికి చెందిన ఆడ లక్ష్మణ్(30) అనే రైతు తన పత్తి చేనులో 35 గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఎస్సై చుంచు ఊషన్న పోలీసు సిబ్బందితో ఆ గ్రామానికి చేరుకుని అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడు లక్ష్మణ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌కు మహర్దశ


వందేభారత్ రైలు హాల్టు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు(ఫైల్)


నూతనంగా నిర్మించిన షెడ్లు

- అమృత్ భారత్ కింద ఎంపిక
- రూ.20 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- త్వరలోనే అందుబాటులోకి రానున్న లిఫ్ట్ సౌకర్యం

కాగజ్‌నగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్ మహర్దశ కలుగనుంది. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన అమతృ భారత్‌పథకంలో కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్ ఎంపిక కావడంతో అభివృద్ధి పనులకు అడుగులు పడనున్నాయి. ఈ పథకం కింద రూ.20కోట్ల నిధులు విడుదల కానున్నాయి. ఈ నిధులతో రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు ప్రారంభం కానున్నాయి. కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌కు లిఫ్ట్ సౌకర్యం, మరో రెండు షెడ్ల నిర్మాణంతో పాటు తదితర పను లు చేపట్టాల్సి ఉంది. ఇందుకు పూర్తిస్థాయిలో రైల్వే అధికారులు సర్వేలుచేసి నివేదికలను సిద్ధం చేశారు. ప్రయాణికుల సమస్యలను పరిష్కరించడం స్టేషన్ ప్రాంతాన్ని సర్వాంగం సుందరంగా తీర్చిదిద్దడం తది తర కార్యక్రమాలకు త్వరలోనే శ్రీకారం చుట్టనున్నారు. ఈ పనులు పూర్తయితే ప్రయాణికుల కష్టాలు పూర్తిగా తొలగిపోయే అవకాశాలున్నాయి. ప్రస్తుతం భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైలు నిర్ణీత సమయానికి రాకపోవడం, ఈ రైలులో నిర్వహణ సరిగ్గా లేక పోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. స్టేషన్‌లో సులభ్‌కాంప్లెక్సు నిర్వహణ పూర్తిస్థాయిలో చేపట్టాల్సి ఉంది. వీటితో పాటు మూడోప్లాట్ ఫాంకు ప్రయాణికుల సౌకర్యార్థం అన్నివసతులు కల్పించక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

● కొత్త రైళ్ల హాల్టుతో..

కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌లో గతనెల 16న వందే భారత్ రైలు హాల్టు ఇవ్వడంతో ఈ ప్రాంత వాసులకు కల నెరవేరింది. ఉదయం 8 గంటల నుంచి ఇక్కడి నుంచి బయలుదేరి 12గంటలకు సికింద్రాబాద్‌లో చేరు తుండడంతో నిత్యం ఈ రైలుకు ఇక్కడి నుంచి ప్రయా ణాలు సాగిస్తున్నారు. వీటితో పాటు అక్టోబరు 14న బిహార్ నుంచి తెలంగాణలోని సికింద్రాబాద్ మధ్య నడిచే ముజాఫర్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు కూడా హాల్టు ఇచ్చా రు. బిహార్‌కు వెళ్లేందుకు ప్రయాణికులకు ఇబ్బందు లు తొలగిపోయాయి. ఎస్పీఎంలో పని చేస్తే సిబ్బంది, ఉద్యోగులు, కార్మికులు బిహార్ వాసులు అధికంగా ఉన్నారు. వీరికి ఎంతగానో ఉపయోగపడ నుంది. కాగా కేరళ ఎక్స్‌ప్రెస్‌కు కూడా హాల్టు ఇవ్వాలని సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు రైల్వేశాఖ మంత్రికి గతనెలలో వినతిపత్రం అందజేశారు. కేరళ ఎక్స్‌ప్రెస్‌కు హాల్టు ఇస్తే మరింత సౌకర్యవంతం కానుంది.

పనులు త్వరగా పూర్తి చేయాలి..



కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి. ప్రస్తుతం లిఫ్ట్ సౌకర్యం లేక పోవడంతో వృద్ధులు, గర్భిణులు ఇబ్బందులు పడుతున్నా రు. భాగ్యనగర్ రైలు నిర్ణిత సమయానికి కాగజ్‌నగర్ కు చేరుకునేట్లు చూడాల్సి ఉంది. రైల్వేస్టేషన్‌లో పెండింగ్ పనులు కూడా వేగంగా పూర్తి చేస్తే ప్రయా ణికులు కష్టాలు తీరుతాయి. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

-పెద్దపల్లి కిషన్‌రావు, కాగజ్‌నగర్

పకడ్బందీగా డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక


మాట్లాడుతున్న ఏఐసీసీ ప్రతినిధి డాక్టర్ నరేష్‌కుమార్

ఆసిఫాబాద్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎన్నికను పకడ్బందీగా నిర్వహిస్తామని ఎన్నికల పరిశీలకుడు, ఏఐసీసీ ప్రతినిధి డాక్టర్ నరేష్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆదివారం అటవీ శాఖ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అంతకుముందు డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్ష పదవి కోసం ఇప్పటి వరకు 50 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, ఓబీసీ అన్ని వర్గాల ప్రజలకు సమన్వయం చేసే దిశగా కృషి చేస్తోందన్నారు. దరఖాస్తులను పరిశీలించి ఆరుగురితో కూడిన ప్యానెల్ తయారు చేసి హైకమాండ్‌కు పంపించనున్నామని చెప్పారు. అన్ని వర్గాల అభిప్రాయాలు సేకరించి ఎన్నిక నిర్వహిస్తామన్నారు. జిల్లా అధ్యక్ష ఎన్నికపై ఎలాంటి ఒత్తిడిలు ఉండవన్నారు. పైరవీలకు తావులేకుండా నిర్వహిస్తామని చెప్పారు. జిల్లా అధ్యక్ష ఎన్నికల అనంతరం బ్లాక్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షుల ఎన్నికల ప్రక్రియ ఉంటుందని తెలిపారు. సమావేశంలో డీసీసీ పరిశీలకులు శ్రీనివాస్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

వాంకిడి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : వాంకిడి పోలిస్ స్టేషన్ పరిధిలని జాతీయ రదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెబ్బెన మండలంలోని వంకులం గ్రామానికి చెందిన చిచోల్‌కార్ శంకర్(55) మృతి చెందగా అదె గ్రామానికి చెందిన జూపాక రాంచందర్‌కు గాయాలైనట్లు ఎస్సై మహెందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రెబ్బెన మండలంలోని వంకులం గ్రామానికి చెందిన వీరిద్దరు టీఎస్ 01 ఈఈ 6726 నంబరు గల ద్విచక్ర వాహనంపై మండలంలోని బంబార గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనం నడుపుతున్న రాంచందర్ అకస్మత్తుగా బ్రెక్ వేయడంతో చిచోల్‌కార్ శంకర్ ఎగిరి పడ్డాడు. దీంతో ఇద్దరికి గాయాలైనాయి. ఇద్దరిని చికిల్స నిమిత్తం ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ చిచోల్‌కార్ శంకర్ మృతి చెందాడు. రాంచందర్ అతి వేగంగా నిర్లక్షంగా ద్విచక్రవాహనం నడపడంవల్లనే శంకర్ మృతి చెందాడని మృతుని భార్య మీరాబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన ఎస్సై మహేందర్ తెలిపారు.

ముగిసిన సెపక్ తక్రా పోటీలు


ఫైనల్‌లో తలపడుతున్న ఆదిలాబాద్ జిల్లా జట్టు


విజయం సాధించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాలిక జట్టు

రెబ్బెన, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటిలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా అండర్-14, అండర్-17 పోటీలు ఆదివారం ముగిశాయి. జూనియర్ బాలికల విభాగంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు వరంగల్‌తో పోటీ పడి విజయం సాధించింది. జూనియర్ బాలుర విభాగంలో రంగారెడ్డి జట్టు గెలిచింది. సబ్ జూనియర్ విభాగంలో మహబూబ్‌నగర్ బాలుర జట్టు గెలుపొందింది. విజేతలకు బెల్లంపల్లి ఇన్‌చార్జి జీఎం నరేందర్, ఎస్సై వెంకటకృష్ణ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా బాలబాలికల పోటీలు నిర్వహించడం శుభపరిణామని చెప్పారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఓడిన వారు కూడా మళ్లీ గెలువాలని, ఇక్కడ ఎంపికైన వారు జాతీయ స్థాయిలో కప్ సాధించాలని ఆయన ఆకాంక్షించారు. క్రమ శిక్షణతో ఆడి గెలువాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సెపక్ తక్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సంయు క్త కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, జారీఫుద్దీన్‌ఖాన్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తిరుపతి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రమేష్, ఆర్ నారాయణరావు, బాపిరెడ్డి, వీరన్న, ఇంజనీరు ఉజ్వల్ బెహారా, పర్సనల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ నాయ కుడు ప్రకాష్, ఏఐటీయూసీ నాయకుడు కిరణ్, టీబీజీకేఎస్ నాయకుడు షార్ప్ స్టార్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

తాండూర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): తాండూర్‌లోని మహాలక్ష్మీవాడకు చెందిన గుండ రాజు ఆదివారం రేచిని రైల్వేస్టేషన్‌లో ఇంటర్‌సిటీ రైలు తగిలి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు 108కు సమాచా రం అందించగా అంబులెన్స్‌లో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కుటుంబీకులు మంచిర్యాలలోని ఆసుపత్రికి తరలించారు.

ఎదురెదురుగా లారీలు ఢీ

కాసిపేట, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కాసిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాసిపేట హైస్కూల్ మూల మలుపు వద్ద రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు డ్రైవర్లకు గాయాలైనట్లు కాసిపేట ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం సోమగూడెం నుంచి దేవాపూర్‌కు వెళ్తున్న లారీ, దేవాపూర్ నుంచి సోమగూడెంకు వస్తున్న లారీలు రెండు ఎదురెదురుగా ఢీకొన్నాయి. డ్రైవర్లు రవీందర్, శంకర్‌లకు గాయాలయ్యాయి. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఇప్పటి వరకు ఎవరు ఫిర్యాదు చేయలేదని ఎస్‌ఐ తెలిపారు.

సార్సాలలో పెద్దపులి కదలికలు

కాగజ్‌నగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలం రాస్పెల్లి, సార్సాలలో పెద్దపులి సంచరిస్తున్నట్టు అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు గ్రామంలో డప్పు చాటింపు చేపట్టారు. రాత్రి వేళల్లో ఎవరు కూడా బయటికి వెళ్లవద్దని సూచించారు.

సింగరేణిలో పెరుగుతున్న గైర్హాజరు కార్మికులు

- కౌన్సెలింగు ద్వారా విధులకు రప్పిస్తున్న అధికారులు- ఏడాదిలో వంద మస్టర్లు లేకుంటే తొలగింపు


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు(ఫైల్)

మందమర్రిటౌన్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థలో గైర్హాజరు ఉద్యోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది అనారోగ్యం వివిధ కారాణాలతో కొంత మంది కార్మికులు తరుచు విధులకు గైర్హాజరు అవుతున్నారు. గతంలో గైర్హాజరు ఉద్యోగులకు రెండు నుంచి మూడు సంవత్సరాల వరకు వంద మస్టర్లు లేకపోయిన వారిని విధులకు వస్తే వైద్య పరీక్షలు చేసి ఫిట్ అయిన అనంతరం తిరిగి విధులకు తీసుకునేవారు. కాని ప్రస్తుతం పరిస్థితులు మారాయని యాజమాన్యం చెబుతోంది. ఇక నుంచి ఒక సంవత్సరంలో భూగర్భంలో పని చేసే కార్మికులు వంద మస్టర్లు చేయకపోతే గైర్హాజరుపేరిట డిస్మిస్ అవుతారని హెచ్చరిస్తున్నది. గడిచిన రెండుమూడు నెలలుగా బెల్లంపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలో గైర్హాజర్లను తగ్గించేందుకు యాజమాన్యం వినూత్న రీతిలో వెళ్తున్నది. ప్రధానంగా వారి వ్యక్తిగత సమస్యలు ఉంటే వాటిని సైతం పరిష్కరిస్తామని చెబుతోం. విధుల పరంగా కూడ ఏమైన ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించి కూడ విధులకు తీసుకుంటామని తెలిపారు. గనుల, డిపార్ట్‌మెంట్లకు గైర్హాజరు శాతం పెరిగితే దాని ప్రభావం ఉత్పత్తిపైపడుతుందని తెలుతుపున్నారు. ఒక షిఫ్ట్‌లో రెండు నుంచి మూడు వందల మంది కార్మికులు విధులకు కావాల్సి ఉంటే రెండు వందల మంది వరకు మాత్రమే హాజరైతే ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపుతూ లక్ష్యాలపై ప్రభావం పడుతుందని అవగాహన కల్పిస్తున్నారు. మందమర్రిలో అధికారులు వెంటనే గైర్హాజరు ఉద్యోగుల వివరాలను సేకరించి కౌన్సెలింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు.

ఏరియాలోని ఆయా గనుల్లో..

మందమర్రి ఏరియాలో శాంతిఖని, కాసిపేట, కాసిపేట-2, కేకే5 గనుల్లో గైర్హాజరుశాతం ఇక నుంచి లేకుండా పకడ్బందీగా యాజమాన్యం కౌన్సెలింగ్‌ను ముమ్మరం చేస్తోంది. ఏ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో మంచి వేతనాలతో పాటు సౌకర్యాలు ఉన్నాయని గైర్హాజరుతో డిస్మిస్ అయితే అన్ని కోల్పోవడంతో పాటు కుటుంబాలు రోడ్డున పడుతాయని కూడ అవగాహన కల్పిస్తున్నది. దీనిపై చాలా మంది ఉద్యోగులు విధులకు హాజరవుతున్నారు. అంతేగాకుండా పనుల వద్ద ఏమైన ఇబ్బందులు ఉంటే వాటిని కూడ అధికారుల దృష్టికి తీసుకొస్తే వాటికి కూడ పరిష్కారం చూపుతున్నారు. గతంలో సంవత్సరాల తరబడి పని చేస్తే యాక్టింగ్ ప్రాతిపదికని పదోన్నతులు లభించేవి. ఉద్యోగంలో చేరిన వెంటనే ఒకే పనిలో 190 మస్టర్లను వెంటనే వారికి పదోన్నతి కల్పించే అవకాశం ఉందని తెలుపుతుంది. మస్టర్ల యాక్టింగ్ ప్రాతిపదికన పొందుతున్నందున సులువైన పనులు చేయలేకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. సింగరేణి సంస్థలో భద్రతతో ఉన్న ఉద్యోగం గైర్హాజరు కారణంగా కోల్పోయే ప్రమాదం ఉన్నందున అందరూ విధులకు హాజరుకావాలని కోరుకుంటుంది. అంతేగాకుండా ప్రతి సంవత్సరం లాభాలవాటా రెండు నుంచి మూడు లక్షలు, దీపావలి బోనస్ లక్ష రూపాయలకు పైగా ఉన్నందున మస్టర్లప్రాతిపదికనే చెల్లిస్తారు. ఈ నేపథ్యంలో గైర్హాజరు అయితే లాభాలావాటా, దీపావళి బోనస్‌లపై కూడ ప్రభావం పడుతుందని తెలుపుతున్నారు. ఏదేమైన ఉద్యోగులు విధులకు హాజరయ్యే విధంగా కృషి చేస్తోంది.

విధులకు హాజరు కావాలి..



సింగరేణిలో ఉద్యోగులందరూ తప్పకుండా విధులకు హాజరుకావాలి. సంవత్సరంలో వంద మస్టర్లు కూడ చేయకుండా ఇంటికే పరిమితమైతే ప్రస్తుతం ఉన్న నిబంధన ప్రకారం ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉంది. ఉద్యోగులకు విధుల పరమైన సమస్యలు ఉంటే తెలియజేస్తే పరిష్కరిస్తాం.

- జీఎం రాధాక్రిష్ణ

ఉద్యోగుల సొంతింటి కల సాధిస్తాం

మందమర్రిటౌన్, అక్టోబరు12(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగులకు సంబంధించిన సొంత ఇంటి కల పథకాన్ని తప్పకుండా సాధించి తీరుతామని ఆ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేశామని సీఐటీయు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోనిరామకృష్ణాపూర్ సీఐటీయు కార్యాలయంలో నిర్వహించిన ఏరియా ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కార్మిక గుర్తింపు సంఘం ఏఐటీయుసీ ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయుసీలు దొందు దొందే అని విమర్శించారు. ఆ సంఘాలు యజమాన్యం అనుకూలంగా సంఘాలుగా మారాయని విమర్శించారు. కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల ముందు సింగరేణిలో ఉద్యోగుల మారుపేర్లు మార్పిస్తామని స్పెర్క్‌పై ఇన్‌కంటాక్స్ యాజమాన్యం చెల్లించే విధంగా చర్యలు చేపడుతామని, అనేక హామీలు ఇచ్చారని తెలిపారు. ఇందులో ఏ ఒక్కటి కూడ అమలు కాకపోవడం శోచనీయమన్నారు. ఈ రెండు సంఘాలకు యాజమాన్యం అండగా ఉంటుందని అందుకే వారు కూడ కృతజ్ఞతతో ఆ రెండు సంఘాలు యాజమాన్యం చెప్పినట్లు నడుచుకుంటున్నాయన్నారు. ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్న వాటిని పరిష్కరించడం లేదని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా తమ యూనియన్ బలోపేతానికి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఏరియా వారిగా కమిటీలను ఎంపిక చేస్తామని తెలిపారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాటకాలను ఎండగడ తామని తెలిపారు. కార్మికవర్గం హక్కుల కోసం పోరాడుతున్న సంఘానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం డిప్యూటి జనరల్ సెక్రటరి నాగరాజు గోపాల్, నాయకులు ఎస్. వెంకటస్వామి, అల్లీ రాజేందర్, రామగిరి రామస్వామి, పసునూటి శ్రీకాంత్, రాజుకుమార్, బద్రీ, ఆదర్శ్, ఎన్. శ్రీధర్, సురేశ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

దీపావళి బోనస్ ఇచ్చే తేదీని ప్రకటించాలి

శ్రీరాంపూర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ఇచ్చే తేదీని ప్రకటించాలని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. హెచ్‌ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు వి. అనిల్ రెడ్డికి ఇటీవల సర్జరీ కాగా, సీసీసీలోని ఆయన నివాసంలో పరామర్శించారు. కార్యక్రమంలో ఏరియా బ్రాంచ్ కార్యదర్శి పొన్నగంటి అశోక్ కుమార్, కేంద్ర ఉపాధ్యక్షుడు దుర్గం లక్ష్మణ్, ఆర్‌జీ-1 ఏరియా ఉపాధ్యక్షుడు కిరణ్, సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



1988-89 పూర్వ విద్యార్థులు

బెల్లంపల్లి, అక్టోబరు12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సీఎస్ఐ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. సీఎస్ఐ పాఠశాలలో 1988-89 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకొని పాఠశాల జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు. పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ చిన్న నాటి స్నేహితులను, ఏళ్ల తరువాత కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు.

ఆర్ఎంపీ, పీఎంపీ కార్యవర్గం ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

జైపూర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జైపూర్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, పర్యవేక్షణ కమిటీ సభ్యులు శంకర్ వర్మ, ఎన్నికల అధికారి ధనుంజయ్‌లు తెలిపారు. మండల గౌరవాధ్యక్షులుగా రమేష్, అధ్యక్షులుగా రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా రవికిరణ్, కోశాధికారిగా హన్మంతు, సహాయ కార్యదర్శిగా రవి, ముఖ్య సలహాదారులుగా సుధాకర్‌రాజు, అంజన్నలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నుకున్న కమిటీ రెండు సంవత్సరాలు కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

నిరుపేద మహిళ వైద్యం కోసం ఆర్థిక సాయం

నెన్నెల, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నిరుపేద మహిళకు దాతలు అండగా నిలిచారు. చికిత్స కోసం విరాళాలు సేకరించి రూ. 7,152లను ఆదివారం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన దుర్గం రాజక్క నెల రోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. వైద్యం కోసం పెద్ద మొత్తంలో ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పారు. రోజు కూలి చేసుకునే రాజక్క వైద్యం చేయించుకునే స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న కోవిడ్ వలంటీర్స్ సోపతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఉపాధ్యాయుడైన జలంపల్లి శ్రీనివాస్ సామాజిక మాధ్యమాల ద్వారా విరాళాలు సేకరించారు. జమ చేసిన మొత్తాన్ని బాధితురాలికి అందించారు.

బాధ్యులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి

బెల్లంపల్లి, అక్టోబరు12 (ఆంధ్రజ్యోతి): వేమనపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు మధూకర్ ఆత్మహత్యకు కారణమైన వారిపై పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ సోషల్ మీడియాలో వీడియో రిలీజ్ చేశారు. మధూకర్ ఆత్మహత్యపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెలిపారు. మధూకర్ ఆత్మహత్యకు గల కారణాలను నిజనిజాలను పోలీసుల విచారణ జరిపి ఆత్మహత్యకు ప్రేరేపించినవారిపై నిష్పక్షపాతంగా వేగవంతంగా విచారణ జరుపాలని పోలీసులకు సూచించారు.

ఘనంగా సంతు శ్రీరామ్ రావు మహారాజ్ వర్ధంతి

జన్నారం, అక్టోబరు12 (ఆంధ్రజ్యోతి): సంతు శ్రీరామ్‌రావు మహారాజ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో సంతు శ్రీరామ్‌రావు మహారాజు విగ్రహానికి పూల మాలలు వేసి బంజారాలు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సభ్యులు బద్రీనాయక్, ప్రకాశ్‌నాయక్ మాట్లాడుతూ నేటి యువత సంతు శ్రీరామ్‌రావు మహరాజు అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈకార్యక్రమంలో బంజార సేవా సంఘం నాయకులు శ్రీరామ్‌లాల్ నాయక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సభ్యులు

జన్నారం, అక్టోబరు12 (ఆంధ్రజ్యోతి): కిష్టాపూర్ గ్రామంలోని సొన్నాయిల మహేశ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న కిష్టాపూర్ గల్ఫ్ కార్మికులు ఆ గ్రామ కమిటీ తరుపున రూ.30వేలను తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో అందజేశారు. గౌరవ అధ్యక్షుడు అంకె మహేశ్, వ్యవస్థాపకులు సంపత్, జిల్లా ఇన్‌చార్జి రమేశ్, అధ్యక్షుడు రాజన్న, ఉపాధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.



దసలి పట్టు.. రగడ

- ఆదివాసీలు వర్సెస్ అటవీ శాఖ
- కొనసాగుతున్న పట్టు సాగు వివాదం

కోటపల్లి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : పట్టు పురుగుల పెంపకం ఆదివాసీలు, అటవీ అధికారుల మధ్య వివాదానికి తెరతీసింది. అటవీ అధికారుల ఆంక్షల అడ్డగింత వల్ల ఆదివాసీ రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని రాజారాం, కావరకొత్తపల్లి, అర్జునగుట్ట, ఏదులబంధం గ్రామాలకు చెందిన 750 ఆదివాసీ కుటుంబాలు పట్టు పురుగుల పెంపకంపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. ఆరు దశాబ్దాలుగా అటవీ ప్రాంతంలోని నల్లమద్ది చెట్లపై పట్టు పురుగుల పెంపకం చేపడుతున్నారు. ఇటీవల అటవీ అధికారులు ఆదివాసీలు అడవుల్లోకి వెళ్లవద్దంటూ ఆంక్షలు విధించడంతో పట్టుసాగు అటు ఆదివాసీలు, ఇటు అటవీ అధికారుల మధ్య వివాదానికి కారణమైంది. ఏదులబంధం, సిర్సా, పారుపల్లి, లింగన్నపేట, కావరకొత్తపల్లి గ్రామాల్లోని కంపార్టుమెంట్‌లలో ఆదివాసీలు పట్టు పురుగులు సాగు చేస్తున్నారు. ఒక్కో రైతు సుమారు 20 వేల పట్టు పురుగులను సాగు చేస్తారు. ఇందుకు 3రోజుల వరకు గుడ్ల నుంచి పిల్లలు బయటకు రావడంతో వాటిని తీసుకువెళ్లి నల్లమద్ది చెట్లపై వేస్తా రు. 45 రోజులకు ఏర్పడ్డుకున్న కాయలను ఆదివాసీలను చెన్నూరులోని సెరి కల్చర్ మార్కెట్‌కు తీసుకువస్తారు. ప్రత్యేక పద్ధతుల్లో వేడి చేసి పట్టును వేరు చేస్తే ఛత్తీస్‌గఢ్, కర్ణాటక ప్రాంతాల వ్యాపారులు కొనుగోలు చేస్తారు. దీంతో సీజన్‌లో ఆదివాసీలకు సుమారు రూ.60వేల నుంచి 70వేల వరకు ఆదాయం లభిస్తుంది.

1960 నుంచి సాగు..

పట్టు పురుగుల సాగును ఆదివాసీ రైతులు 1960 సంవత్సరం నుంచి సాగు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. 1984లో సెరి కల్చర్ కార్యాలయాన్ని నెలకొల్పారు. ఇటీవల అటవీ అధికారులు అడ్డుకోవడంతో ఆదివాసీ రైతులు ఆందోళన బాట పట్టారు. నల్లమద్ది చెట్లపై పట్టు పురుగుల పెంపకం చేపడుతున్నామని అడవికి ఎలాంటి హానీ తలపెట్టడం లేదని, ఇన్ని రోజులుగా ఉపాధి పొందుతున్న తమను ఇబ్బందులకు గురి చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అటవీ శాఖ ఆంక్షలు...

అటవీ ప్రాంతాల్లోకి ఆదివాసీలు వెళ్లవద్దని అటవీ శాఖ ఆంక్షలు విధిస్తుంది. సుమారు 30 కిలోమీటర్ల విస్తీర్ణంలోని అటవీ ప్రాంతమంతా ప్రాణహిత కృష్ణ జింకల అభయారణ్యంతో పాటు గత సంవత్సరం నుంచి అమలులోకి తీసుకువచ్చిన టైగర్ జోన్ పరిధిలోకి ఈ ప్రాంతం వస్తుంది. దీంతో అధికారులు ఇప్పుడు ఆంక్షలను కఠినంగా అమలు చేస్తున్నారు. వ్యక్తుల సంచారం, ఇతరత్రా కార్యకలాపాలు చేపట్టడంపై నిషేధం ఉండడంతో పట్టు పురుగుల పెంపకం సమస్యగా మారింది. తమ విధులను ఆటంక పరిచే వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. అడవులకు నష్టాన్ని తలపెట్టకుండా వాటికి కాపలాగా ఉంటూ కేవలం తమకు కేటాయించిన మద్ది చెట్లపై ఆధారపడుతున్నామని రైతులు పేర్కొంటున్నారు. తాతల కాలం నుంచి పట్టుపురుగుల పెంపకంతో కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఇంతకాలం లేని ఆంక్షలు ఇప్పుడు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. దీంతో తమ కుటుంబ పోషణ ఎలా అని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 20 రోజులుగా నల్లమద్ది చెట్ల వైపు ఆదివాసీలను వెళ్లకుండా అటవీ అధికారులు అడ్డుకోవడం, పట్టు పురుగులు ఉన్న చెట్ల కొమ్మలను తుంచి వేయడంతో తమకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక మార్గం చూపాలని కోరుతున్నారు.

మాకు జీవనాధారం ..



పట్టు పురుగుల పెంపకమే తమకు జీవనాధారం. ఎన్నో ఏళ్లగా సాగు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నాం. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అటవీ అధికారులు ఇక్కడ పట్టు పురుగుల సాగును అడ్డుకో వడం దారుణం. పట్టు పురుగుల పెంపకానికి అనుమ తి ఇచ్చి మా కుటుంబాలను ఆదుకోవాలి.

- మడె పోసక్క

ఉద్యమిస్తాం..



పట్టు పురుగుల పెంపకంపైనే 750 ఆదివాసీ కు టుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. అటవీ ప్రాంతానికి ఎలాంటి నష్టం చేకూర్చకున్నా అటవీ శాఖ అధికారులు ఇప్పుడు అడ్డుకుని ఆదివాసీలను అడవుల్లోకి రానివ్వకుండా చేయడం దారుణం. ఇది ఇలాగే కొనసాగితే ఆదివాసీలమంతా ఉద్యమిస్తాం. ఆందోళన బాట పట్టయినా తమ హక్కులను తాముకాపాడుకుంటాం.

- జేక శేఖర్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు

ప్రభుత్వ అనుమతి వచ్చే వరకు సాగు చేయవద్దు..



ప్రాణహిత అభయారణ్యంలో పట్టు పురుగుల పెంపకాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. మండ లంలో కొవరకొత్తపల్లి అటవీ ప్రాంతంలో పట్టు పురుగుల పెంపకానికి ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చే వరకు ఆది వాసీలు వేచి చూడాలి. వారి జీవనోపాధి పరి స్థితిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. అనుమతి వస్తే పట్టు పురుగుల పెంపకం సాగు చేసుకోవచ్చు.

- సదానందం, ఎఫ్ఆర్‌వో, కోటపల్లి

మోసపూరిత వాగ్ధానాలతో...

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

కాసిపేట, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పిమోసపూరిత వాగ్ధానాలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. ఆదివారం దేవాపూర్‌లో కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తూ కాంగ్రెస్ మోసాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ఇచ్చి ఒక్కటి కూడా నెరవర్చలేదన్నారు. రేవంత్‌రెడ్డి అసమర్థ పాలన వలన రైతుల ఆ త్మహత్యలు కొనసాగుతు న్నాయన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను గాలికి ఒదిలేశారని, ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీ లను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధకారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కా ర్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా కొమురంభీం విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, గొంది వెంకటరమణ, దండవేని చందు, రమేష్, శంకర్, బోయిని తిరుపతి, అగ్గి సత్తయ్య, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



దేవాపూర్‌లో ప్రజలకు బాకీ కార్డు గురించి వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అబద్ధం

శ్రీరాంపూర్ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలు అబద్ధమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. శ్రీరాంపూర్‌లోని కటిక దుకాణాల వద్ద కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేశారు.

అనంతరం వారు మా ట్లాడు తూ, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా మోసగించినందున ఆ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నస్పూర్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బన్న, పట్టణ కార్యదర్శి మేరుగు పవన్ కుమార్, మాజీ సర్పంచ్ గుంట జగ్గయ్య, మాజీ కౌన్సిలర్ వంగ తిరుపతి, నాయకులు సంపత్, జనార్ధన్, రఫీక్, రవి గౌడ్, ఎల్లయ్య, రాజునాయక్, రాజు, ప్రశాంత్, క్రాంతి పాల్గొన్నారు.

కోటపల్లి : మండలంలోని బబ్బరచెలక గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు ఆసంపల్లి సంపత్‌కుమార్, నాయకులు ఆసంపల్లి దుర్గమల్లయ్య, బాపు, తిరుపతి, నాగేష్, రాజేశ్వర్, యోగానంద్, వెంకట్, అజయ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో కానరాని ఎగ్ బిర్యానీ

(5వ పేజీ తరువాయి)

కేంద్రాల్లో ఎగ్‌బిర్యాని తయారు చేసి వచ్చిన అతిథులతో పాటు లబ్ధిదారులకు అందించారు. కేంద్రంలో ఉండే బియ్యం, ఆహార పదార్థాలతో వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యాని అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కానీ ప్రభుత్వం ఎలాంటి అదనపు నిధులు కేటాయించకపోవడంతో ఎగ్ బిర్యాని పథకం ఆదిలోనే ఆగిపోయింది.

ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం అవుతుంది

పథకాలను ఆర్భాటంగా ప్రకటించే ప్రభుత్వం నిధులను విడుదల చేయడంలో మొండి చేయి చూపెడు తుంది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు అల్పాహారాన్ని సైతం అందిస్తామని ప్రభుత్వం తరుపున ప్రకటించారు కానీ ఇది కార్యరూపం దాల్చలేదు. అల్పాహారం, ఎగ్ బిర్యాని లాంటి పథకాలను ప్రవేశపెడుతున్న ప్రభుత్వం నిధుల విడుదలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అంగన్‌వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల గడిచినా గ్యాస్ సిలిండర్, కూరగాయల బిల్లులు చెల్లించకపోవడంతో ఎగ్ బిర్యాని చేయడానికి ఖర్చు పెట్టలేక అదనపు ఖర్చుగా భావించి టీచర్లు ఈ పథకాన్ని పక్కన పెట్టారు. దీంతో ఎగ్ బిర్యాని ఒక్కరోజుతోనే ముగిసింది.

సాంప్రదాయబద్ధంగా దండారీ ఉత్సవాలు

గుడిరేవులో భక్తిశ్రద్ధలతో వేడుకలు



గుడిరేవులో అమ్మవారిని దర్శించుకుంటున్న గిరిజనులు

దండేపల్లి అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం గుడిరేవులో ఆదివారం దండారీ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. పద్మల్‌పురిలోని ఆలయానికి ఉమ్మడి జిల్లా నుంచి వందలాది మంది గిరిజనులు కుటుంబసమేతంగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. గుస్సాడి దండారీ ఉత్సవాల్లో భాగంగా గిరిజనులు ప్రత్యేక నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. ముందుగా గిరిజనులు గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి జలాభిషేకం చేసేందుకు గిరిజనులు డప్పువాయిద్యాలతో గుస్సాడీ వేషదారణలు, నృత్యాలతో ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి కాకో అమ్మావారికి గంగ జలాభిషేకం పూజలు చేశారు. ఎడాదికోక్కసారి వచ్చే దండారీ ఉత్స వాల్లో భాగంగా ఆలయం వద్ద గిరిజన సంప్రదాయబద్దంగా గుస్సాడీ నృత్యాలు చేస్తూ సంబరాలను వైభోపేతంగా నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద పలు రకరకాల పిండి పదార్థాలు తయారు చేసి కోళ్లలను, మేకలను అమ్మవారికి బలిచ్చి కుటుంబ సమేతంగా విందు ఆరగించారు. దీంతో పద్మల్‌పూరీ కాకో దేవాలయంలో గిరిజనులతో గుస్సాడి నృత్యాలతో ఆట పాటలతో సందడి నెలకొంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కుంమరం హన్మంత్‌పటేల్, కమిటీ నిర్వాహకులు లింగారావు, జంగు, దౌలత్‌రావు, నరేందర్, గిరిజనులు పాల్గొన్నారు.



గుడిరేవులో కాకో ఆలయం వద్ద గుస్సాడీ నృత్యాలు చేస్తున్న గిరిజనులు

పంటలకు అందని నష్టపరిహారం..?

బ్యాక్ వాటర్‌తో నీట మునిగిన వందల ఎకరాలు



ప్రాణహిత నది బ్యాక్ వాటర్‌తో దెబ్బతిన్న పత్తిపంట

వేమనపల్లి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : వేమనపల్లి మండల సరిహద్దున ప్రవహిస్తున్న ప్రాణహిత నది వరదతో మండలంలోని వందల ఎకరాల పంట పొలాలు నీట మునిగి పంటలు నష్టపోయినప్పటికీ ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించడం లేదు. దీంతో రైతులు ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలన్నీ ప్రాణహిత నది బ్యాక్ వాటర్‌తో నష్టపోవడంతో రైతులు ఆర్థికంగా చాలా నష్టపోయారు. మండలంలోని కల్లెంపల్లి, సుంపుటం, జాజులపేట, వేమనపల్లి, ముల్కలపేట, కేతనపల్లి, రాచర్ల గ్రామాల శివార్లలోని వందలాది ఎకరాల్లో రైతులు సాగు చేసిన పత్తి పంటను ప్రాణహిత నది వరద ముంచేసింది. ఆగస్టులో కురిసిన భారీ వర్షాలతో పంటలన్నీ నష్టపోయినప్పటికీ రైతులకు ఇప్పటి వరకు ఎలాంటి నష్టపరిహారం అందలేదు. వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపించారు కానీ ఇప్పటి వరకు రైతులకు ఎలాంటి పరిహారం అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి సంవత్సరం ప్రాణహిత సమీప గ్రామాల ప్రజలు వరదతో పంటలను నష్టపోతున్నారు. రోజుల తరబడి నది బ్యాక్ వాటర్‌లోనే పత్తి మొలకలు ఉండడంతో కుళ్లిపోయి పాడైపోయాయి. దీంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారు. రైతులు ఒక్కో ఎకరానికి రూ. 20 వేల నుంచి 25 వేల వరకు పెట్టుబడులు పెట్టి నష్టపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నది బ్యాక్ వాటర్‌తో నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారిని సంప్రదించగా మండలంలో ప్రాణహిత నది బ్యాక్ వాటర్‌తో నష్టపోయిన పంటలను సర్వే చేసి నివేదికలను ప్రభుత్వంకు పంపించామన్నారు. ప్రభుత్వం నుంచి పరిహారం రావాల్సి ఉందన్నారు. రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బాధిత రైతులకు నష్టపరిహారం అందుతుందన్నారు.

నష్టపరిహారం అందించాలి

గొండె రవి, రైతు వేమనపల్లి



నేను 5 ఎకరాల్లో పత్తి సాగు చేశాను. కానీ ప్రాణహిత నది బ్యాక్ వాటర్‌తో రెండు ఎకరాల పంట మునిగిపోయింది. అధికారులు సర్వే చేశారు కానీ పరిహారం ఇప్పటి వరకు అందించలేదు. కౌలుకు తీసుకుని పంటను సాగు చేశాను. దీంతో ఆర్థికంగా బాగా నష్ట పోయాను. ప్రభుత్వం నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలి.

కంకాలమ్మ జాతర పోస్టర్ల ఆవిష్కరణ

కౌటాల, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కౌటాల మండల కేంద్రంలోని కంకాలమ్మ ఆలయ వద్ద నవంబర్ 13 నుంచి 18 వరకు నిర్వహించనున్న కంకలమ్మ జాతర పోస్టర్లను ఆదివారం ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. నవంబరు 13 నుంచి జాతర కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అన్నారు. 16, 17 తేదీల్లో మహా జాతర నిర్వహించనున్నామని చెప్పారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశామని తెలిపారు. కార్యక్రమంలో మేదరి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రతాపగిరి శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ సుల్వ కనకయ్య, రాజేందర్‌గౌడ్, రమేష్, వినాయక్‌గౌడ్, రామయ్య, శ్రీనివాస్, లహను, ఉమేష్‌గౌడ్, శైలేష్, చంద్రమౌళిగౌడ్, సుకృజీ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మా కష్టాలు కనపడవా..

- పెద్దవాగుపై పూర్తి కాని వంతెన
- 12 ఏళ్లయినా పట్టించుకోని పాలకులు
- ప్రాణాంతకమైనా పడవ ఎక్కాల్సిందే..
- ఏటా వర్షాకాలంలో తప్పని అవస్థలు

పెద్దవాగు వంతెన పనులు పూర్తి కాకపోవడంతో గుండితో పాటు దాని పక్కన ఉన్న గ్రామాల ప్రజలు ఏటా వర్షాకాలంలో అవస్థలు పడుతున్నారు. వాగు ప్రవహిస్తే నాటుపడవలపైనే జిల్లా కేంద్రానికి రావల్సిన పరిస్థితి నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో వాంకిడి మీదుగా రావాలంటే సుమారు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు.



ఆసిఫాబాద్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం జిల్లా ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామం వద్ద పెద్ద వాగుపై వంతెన పనులు ప్రారంభించి 12 ఏళ్లయినా పూర్తి కాలేదు. జిల్లాలో కురుస్తున్న వర్షాల కు కుమరం భీం ప్రాజెక్టు గేట్లు ఎత్తుతుండడడంతో వాగు ఉధృతంగా ప్రవహిస్తే గ్రామస్థులు నాటు పడవల్లోనే ప్రమాదకరంగా రాకపోకలకు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లా కేంద్రానికి మూడు కిలోమిటర్ల దూరంలో ఉండే గుండి గ్రామ ప్రజలు ఆసిఫాబాద్‌కు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు తప్పడం లేదు.

• రూ. 3.60 కోట్లతో..

ఆసిఫాబాద్ మండలంలోని గుండి పెద్దవాగుపై వంతెన నిర్మాణం కోసం 2005లో అప్పటి ప్రభుత్వం రూ. 3.60 కోట్ల నిధులు మంజూరు చేసింది. కొంత పని చేసిన తర్వాత సదరు కాంట్రాక్టర్ పనులను అర్థాంతరంగా నిలిపి వేశారు. 2016లో బీఆర్ఎస్ ప్రభుత్వం రీటెండరింగ్ నిర్వహించి రూ. 8.50 కోట్లతో వంతెన పనులు ప్రారంభించింది. పిల్లర్ల దశవరకు పనులు పూర్తయ్యాయి. మళ్లీ కాంట్రాక్టర్ పనులను నిలిపివేశారు. ఆ తర్వాత వచ్చిన వరద ఉధృతి కారణంగా పిల్లర్ల ఎత్తు పెంచి నిర్మాణం చేపట్టేందుకు తిరిగి టెండర్ నిర్వహించగా పనులు ఇంకా పూర్తి కాలేదు. దీంతో గుండి వాసులకు తిప్పలు తప్పడంలేదు.

• జిల్లా కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరం

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి మూడు కిలోమిటర్ల దూరంలో ఉన్న గుండి గ్రామానికి చేరుకోవాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నాటు పడవలు, థర్మాకోల్ షీట్లతో వాగు దాటుతున్నారు. గ్రామస్థులు నిత్యం వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లి తిరిగి చేరుకోవాలంటే థర్మాకోల్ షీట్లతో చేసిన పడవలే దిక్కవు తున్నాయి. చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు, విద్యార్థులు ఇలా అందరూ భయం భయంగా వాగు దాటి రాకపోకలు సాగిస్తున్నారు. వాగులో వరద ఉధృతి పెరిగినప్పుడు గ్రామంలో ఎవరైన అనారోగ్యం బారిన పడి అత్యవసర పరిస్థితి ఏర్పడిన సమయంలో జిల్లా కేంద్రానికి చేరుకునేందుకు వాంకిడి మండల కేంద్రం మీదుగా 30 కిలో మిటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. వంతెన నిర్మాణం పూర్తయితే గుండి, కన్నర్‌గాం, దుబ్బగూడ, నందుపా, భీంపూర్ గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి వంతెన పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



నాటుపడవలపై ప్రమాదకరంగా వాగు దాటుతున్న గ్రామస్థులు



పెద్దవాగుపై అసంపూర్తిగా ఉన్న గుండి వంతెన

ఇందిరమ్మ ఇళ్లను సద్వినియోగం చేసుకోవాలి



ఇళ్ల పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

దహెగాం, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. దహెగాం మండలం జెండాగూడ గ్రామంలో ఆదివారం ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు జెండాగూడ ఒర్రెపై వంతెన నిర్మించాలని కోరారు. వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం గత శుక్రవారం పెద్దవాగులో గల్లంతు అయిన మధుకర్ ఆచూకీ కోసం జరుగుతున్న గాలింపు చర్యలను పరిశీలించారు. ఆచూకీ లభించే వరకు గాలింపు చర్యలు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట నాయకులు ధనుంజయ్, సత్యానారాయణ, సంజీవ్, సత్యనారాయణ, మల్లేష్ ఉన్నారు.

అధికారం లేకున్నా ప్రజల వెంటే ఉంటాం

బెజ్జూరు, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): తనకు అధికారం ఉన్నా లేకున్నా ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మండలంలోని కుశ్నపల్లి, సోమిని గ్రామాల మధ్య సొంత నిధులతో ఆదివారం రోడ్డుకు మరమ్మతులు చేయించారు. ఆయన వెంటసకారాం, బషరత్‌ఖాన్, సతీష్, మహేష్, అమీరుద్దీన్, శ్రీనివాస్, సాయి, షౌకత్ అలీ, రాజేష్, నరేందర్‌గౌడ్, హనుమంతు, జావీద్ హుస్సేన్, అమృత ఉన్నారు.

మృతదేహం లభ్యం

దహెగాం, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): దహెగాం మండలం బోర్లకుంట గ్రామానికి చెందిన జుమ్మిడి మధుకర్(45) గత శుక్రవారం పెద్దవాగులో గల్లంతు కాగా ఆదివారం మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. మృతుడి సోదరుడు దామాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా శనివారం రాత్రి ఏఎస్పీ చిత్తరంజన్ పరిశీలించి నాటు పడవలను తెప్పించి గజ ఈతగాళ్లతో గాలింపును ముమ్మరం చేశారు. ఆయన వెంట డీఎస్పీ వాహిదుద్దీన్, సీఐ కుమారస్వామి, ఎస్సై విక్రమ్‌లు ఉన్నారు.

నేడు జిల్లా స్థాయి వాలీబాల్ ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ పట్టణంలోని కేజీబీవీ స్కూల్ మైదానంలో సోమవారం జిల్లా స్థాయి అండర్-17 బాలుర వాలీబాల్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నామని జిల్లా విద్యాధికారి దీపక్ తివారి, కార్యదర్శి వెంకటేష్, నిర్వాహణ కార్యదర్శి రాకేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ధ్రువపత్రాలతో సంప్రదించాలని సూచించారు.

అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

తిర్యాణి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): తిర్యాణి మండలంలో పర్ధాన్‌తెగపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన పాతగూడ గ్రామానికి చెందిన వెడ్మ వెంకటేష్‌పై చర్యలు తీసుకోవాలని ఆదివారం తిర్యాణి పోలీసు స్టేషన్‌లో పర్ధాన్ పురోహిత్ సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. పర్ధాన్ తెగపై దుర్భాషలాడుతూ, రాజకీయంగా ఎదగకుండా చేస్తామని వ్యాఖ్యలు చేసిన వెంకటేష్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శివప్రసాద్, రాంచందర్, సుభాష్, ధర్మ, జనార్ధన్, మాదవ్‌రావు, తుకారాం, గంగారాం, మహేందర్, మధుకర్, కుమార్, రాజు, తిరుపతి, దయాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న ఏఐసీసీ ప్రతినిధి డాక్టర్ నరేష్‌కుమార్

కాగజ్‌నగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఐసీసీ అబ్జర్వర్ నరేష్ కుమార్ అన్నారు. కాగజ్‌నగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశలను నేరవేర్చేలా కృషి చేస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటా తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా అధ్యక్షుల ఎన్నికల కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పిస్తున్నదని చెప్పారు.. ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంతా కృషి చేయాలన్నారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. సమావేశంలో నాయకులు అనిల్ కుమార్, జ్యోతి, బత్తిని శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మాజీ సర్పంచ్‌లు, మాజీ జడ్పీటీసీలు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు

కెరమెరి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడైనా సాగు చేస్తున్నారన్న విషయాన్ని డ్రోన్ కెమెరాలతోనే పరిశీలిస్తున్నామని ఏఎస్పీ చిత్తరంజన్ వెల్లడించారు. కెరమెరి మండలం పరిధిలోని నారాయణగూడ గ్రామంలో ఆదివారం ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాతో గంజాయి సాగు అవుతున్న ప్రాంతాన్ని గుర్తించి సంబంధిత పోలీసులు, ఎక్సైజ్, రెవెన్యూ శాఖల సమన్వయంతో గంజాయి సాగు చేస్తున్న రాథోడ్ బాలాజీ పంట చేనుకు చేరుకుని 51 గంజాయి మొక్కలను గుర్తించారు. ఈ మేరకు బాలాజీపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మకం, వినియోగం చట్ట పరంగా తీవ్ర నేరమని అన్నారు. ఈ అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. గంజాయి రవాణా, సరఫరా, అమ్మకం లేదా మొక్కల పెంపకం జల్లాలో గంజాయి సాగును పూర్తిగా అణచివేయడమే లక్ష్యంగా పోలీసు శాఖ నిరంతర పర్యవేక్షణ చర్యలు కొనసాగిస్తుందన్నారు. గ్రామాల పరిధిలో డ్రోన్ సర్వేలు, స్థానిక పోలీసు బృందాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయన్నారు. గత జూన్ నెల నుంచి ఇప్పటి వరకు ఆసిఫాబాద్ సబ్ డివిజన్ పరిధిలో 51 కేసులు నమోదు చేసి 560 మొక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి సాగు జరుగుతున్న సమాచారాన్ని డయల్ 100 లేదా 8712670551కి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి పడి వ్యక్తి మృతి

కాగజ్‌నగర్ టౌన్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లోని ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపై నడుస్తున్న రైలు నుంచి జారి పడి వ్యక్తి ఆదివారం మృతి చెందాడు. జీఆర్‌పి హెడ్ కానిస్టేబుల్ సురేష్ గౌడ్ కథనం ప్రకారం కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో దానాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి గుర్తు తెలియని వ్యక్తి జారి పడ్డాడు. పడిన వెంటనే రైలుకు పట్టాల మధ్య ఇరుక్కొని తీవ్రంగా గాయపడ్డాడు. రైల్వే పోలీసులు, సిబ్బంది అప్రమత్తమై బయటకు తీసి 108లో కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలపాలయి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి వయస్సు సుమారు 40 వరకు ఉంటుందని, ఎలాంటి ఆధారాలు లభించలేదని చెప్పారు. వివరాలు తెలిసిన వారు 9948481902, 87126585 96 నంబర్‌లలో సమాచారం ఇవ్వాలని తెలిపారు. మంచిర్యాల జీఆర్పీ ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ సురేష్ గౌడ్ తెలిపారు.

పోడు రైతుల సమస్య పరిష్కరించాలి

కౌటాల, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): చింతల మానేపల్లి మండలం దిందా గ్రామంలోని పోడు రైతుల సమస్యలను ప్రభుత్వం మూడు రోజుల్లోగా పరిష్కరించకుంటే జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మూకుమ్మడిగా పోటీ చేస్తామని ఆరె సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్టుపల్లి జయరాం అన్నారు. కుమరం భీం జిల్లా కౌటాల మండల కేంద్రంలో ఆరె సంక్షేమ సంఘం భవనంలో ఆదివారం దిందా పోడు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిందా పోడు సాగులో ఉన్న ఒక్కో రైతుకు నాలుగు ఎకరాలు ఇస్తామని అధికారులు ఎమ్మెల్సీ దండె విఠల్ సమక్షంలో చెప్పారని చెప్పారు. కానీ ఇంత వరకు సమస్యను పరిష్కరించలేదని చెప్పారు. ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యే హరీష్‌బాబులు చొరవ తీసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి మూడు రోజుల్లో న్యాయం చేయక పోతే సుమారు 50 మందిని జుబ్లీహి ల్స్ ఉప ఎన్నికల్లో పోటీలో నిలుపుతామని అన్నారు. ఉప ఎన్నికల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. సమస్య పరిష్కారం కోసం మరో ఉద్యమం చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. సమావేశంలో వసంత్‌రావు, మనోహర్, వానుపటేల్, నారాయణ, బాపురావు పాల్గొన్నారు.

కుంరం సూరుకు ఘన నివాళి

వాంకిడి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో ఆదివారం కుంరం సూరు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు అన్నిగా, బాపురావు, లింగు, నాగోరావు, తుకారాం, భీంరావు, పోత, కట్టి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌ఎస్ఎస్ శిబిరం

సిర్పూరు(టి), అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): వేంపల్లిలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరం ఆదివారం ముగిసింది. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి ఎంపీడీవో సత్యనారాయణ, అడ్వకేట్ కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.